పోలియో నిర్మూలనకు రెండు చుక్కలు

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు
- వాడవాడలా చుక్కల మందు పంపిణీ

ఉండవెల్లి, మార్చి 3 : చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. మండలంలోని పుల్లూరు గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రజలు ఐదేండ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణితోపాటు వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


అలంపూర్‌లో చుక్కల మందు వేస్తున్నము న్సిపల్‌చైర్ పర్సన్‌మ నోరమ

పుల్లూరులో చిన్నారికిపో లియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, మార్చి 3 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం నాగవేణి మాట్లాడుతూ కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు సోమ, మంగళవారం ఇంటింటికీ వెళ్లి ఐదేండ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, మార్చి 3 : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఏర్పాటుచేసిన పల్స్‌పోలియో కేంద్రాల్లో 0-5 ఏండ్ల చిన్నారులకు వైద్య సిబ్బంది రెండు చుక్కల మందు వేశారు. బలిగేరలో జెడ్పీటీసీ బాసు శ్యామల, బోయలగూడెంలో వైస్ ఎంపీపీ మేకల సుమతి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరూరు మండలంలో..

ధరూరు, మార్చి 3 : మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు చిన్నారులకు పోలియో చుక్కలువేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, మార్చి 3: మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. బిజ్వారం గ్రామంలో ఎంపీపీ రాజారెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్‌కు రెండు చుక్కల మందు వేయించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పార్వతమ్మ, ఆశా కార్యకర్త కాంతమ్మ, బీఆర్ఎస్ కార్యకర్తలు రాజా నందం, దేవసహాయం, బతుకన్న తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, మార్చి 3:మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమయ్యింది. మండలంలో 0-5 ఏండ్ల పిల్లలు మొత్తం 6,600 మంది ఉండగా 41 కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి తెలిపారు.

ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూరు, మార్చి 3: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం వైద్యసిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శరత్ మాట్లాడుతూ మండలంలో 34 కేంద్రాలను ఏర్పాటుచేసి 98 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, మార్చి 3: మండలంలోని క్యాతూరు పీహెచ్‌సీ పరిధిలో ఐదేండ్లలోపు పిల్లలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ చుక్కలమందును పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రేష్మాబాను, వైద్యసిబ్బంది శ్యామల, బాలీశ్వర్‌శెట్టి, అంగన్‌వాడీ టీచర్లు, ఎమేలమ్మ, భారతి, పుష్పలత, వరలక్ష్మి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, మార్చి 3 : మండలంలోని అన్ని గ్రామాలతో పాటు ఇటుక బట్టీల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవానీ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, డాక్టర్ ప్రమీల పర్యవేక్షించారు. కార్యక్రమంలో డాక్టర్లు ముజఫర్, రతన్, ఆరోగ్య విస్తరణాధికారి ప్రమీల, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది సురేశ్, విజయ్, అంగన్‌వాడీ టీచర్లు పుష్పావతి, అరుణ, శారద తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన పోలియో చుక్కలు

అయిజ రూరల్, మార్చి 3: మండలంలోని సంకాపురం, ఈడిగోనిపల్లి, ఎక్లాస్‌పురం, బింగిదొడ్డి, తూంకుంట, జడదొడ్డి, గుడిదొడ్డి, చిన్నతాండ్రపాడు, వేణిసోంపురం, కేశవరం, వెంకటాపురం, యాపదిన్నె, కుర్వపల్లిలో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, మార్చి 3: మండలంలోని ఆయా గ్రామాల్లో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో షబ్బీర్ హుస్సేన్, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఇటిక్యాల మండలంలో..

ఇటిక్యాల, మార్చి 3: ప్రతిచిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ప్రత్యేక అధికారి డాక్టర్ ఇర్షాద్ సూచించారు. ఆదివారం మండలంలోని బీచుపల్లి, మునుగాల, ఇటిక్యాలను సందర్శించి కార్యక్రమ నిర్వహణ తీరును పరిశీలించారు. హెల్త్‌ఎడ్యుకేటర్ మధుసూదన్‌రెడ్డి, మండల వైద్యాధికారి విష్ణు, ఎఫిడాలమిస్ట్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, మార్చి 3 : గోపాల్‌పేట, రేవల్లి మండల్లో ఆదివారం వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మొత్తం 5,075 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ క్లెవిన్ మార్క్ తెలిపారు. పొల్కెపహాడ్ లో డిప్యూటీ డీఎచ్‌హెచ్‌వో శ్రీనివాసులు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లాఘణపురం, మార్చి 3: మండలంలోని అన్ని గ్రామాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ మండలంలో 2,590 మంది చిన్నారులుండగా 2,540 మందికి పోలియో చుక్కలు వేసినట్లు అలాగే మొబైల్ టీం మండలంలోని హైరిస్క్ ఏరియాలను సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదమందడి మండలంలో...

పెద్దమందడి, మార్చి 3: మండలంలో 26 కేంద్రాల ద్వారా 4,088 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పరిమళ తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి సాయిప్రసాద్, సూపర్‌వైజర్ ఓంప్రకాశ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, మార్చి 3: పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ప్రహ్లాదరెడ్డి చిన్నారులకు చుక్కల మందు వేసి ప్రారంభించారు. అయిజతోపాటు మండలంలోని 28 పంచాయతీల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. బస్టాండ్, తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వస్తున్న చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మరోరెండు రోజులు ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు చుక్కల మందు వేస్తారని తెలిపారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో మున్సిపల్ చైర్మన్ దేవన్న, మాలపేటలో వైస్ చైర్మన్ నర్సింహులు చుక్కల మందు వేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు హేమామానస, సుందర్‌రాజు, నర్సింహారెడ్డి, నీలకంఠరెడ్డి, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, మార్చి 3: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పల్స్ పోలియో కేంద్రాలను ఆత్మకూర్, అమరచింత మండలాల మెడికల్ ఆఫీసర్ శరత్ సందర్శించి చిన్నారులకు చుక్కల మందు వేశారు. కార్యక్రమంలో మండల హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్, వైద్యులు రూపాశ్రీ, నికిత ఏఎన్ఎంలు రాహేలమ్మ, శారద, వెంకటేశ్వరమ్మ, అంగాన్‌వాడీ టీచర్లు నాగేంద్రమ్మ, బేబమ్మ, ఆశ కార్యకర్తలు సంధ్య, మేరి, సుధారాణి పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, మార్చి 3: చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో ఆదివారం 4,837 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, సూపర్‌వైజర్లు కలమ్మ, విజయకుమారి, జహంగీర్, రాములు, డీఈవో రాఘవేంద్ర, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, మార్చి 3: మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల కేంద్రంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, రాములుయాదవ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, మార్చి 3: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో 2,515 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం మం డలంలోని దగడపల్లి గ్రామంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలియోను తరిమివేద్దాం

- వనపర్తి డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

చుక్కల మందు వేస్తున్న వనపర్తిడీ ఎంహెచ్‌వో

వనపర్తి, మార్చి 3: చిన్నారులకు రెండు చుక్కల మందు వేయించి వారి భవిష్యత్తులో పోలియో అనవాళ్లు లేకుండా చేద్దామని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 ఏండ్ల చిన్నారులకు పోలియో చుక్కల మందు వేయించాలన్నారు. దీని ద్వారా పోలియో వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించ వచ్చునన్నారు. వైద్య సిబ్బంది సోమ, మంగళవారం ఇంటింటికీ వెళ్లి చిన్నారులను గుర్తించి వారికి చుక్కల మందు వేస్తారన్నారు. జిల్లాలో 0-5 ఏండ్లలోపు వారు 54,456 మంది ఉన్నట్లు గుర్తించారన్నారు. హైరిస్క్ ప్రాంతాల్లోని పిల్లలకు చుక్కల మందు వేసేందుకు మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కల మందు వేస్తారన్నారు. అదేవిధంగా పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ కౌన్సిలర్స్, మండలంలోని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంబంధిత వైద్యాధికారులు తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునేషన్ అధికారి పరిమళ, మాస్ మీడియా ఇన్‌చార్జి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మధు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

71,099 మంది చిన్నారులకు పంపిణీ

జమ్మిచేడులో చుక్కల మందు వేస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ

- ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ

గద్వాలటౌన్, మార్చి 3: జిల్లాలో 71,099 చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జమ్మిచేడులో ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పిల్లల బంగారు భవిష్యత్ కోసం రెండు చుక్కల మందు వేయించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. లక్ష్యం చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చుక్కల మందు పంపిణీ కార్యక్రమం రెండురోజులపాటు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, ప్రోగ్రాం అధికారి స్రవంతి, మధుసూదన్‌రెడ్డి, వరలక్ష్మి, నరేంద్రబాబు పాల్గొన్నారు.

పోలియోను నిర్మూలిద్దాం

కొత్తకోటలో చుక్కల మందు వేస్తున్న వైద్యాధికారిణి యాసినాబేగం

- జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

కొత్తకోట, మార్చి 3: రెండు చుక్కలతో పోలియోను నిర్మూలిద్దామని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని అమడబాకులలో ఆయన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి దండ్రులకు 0-5 ఎండ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 27 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి 4,603 మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేసినట్లు వైద్యాధికారి యాసినాబేగం తెలిపారు. అప్పరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1,865మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం

బెల్టులు ప్రదానం చేస్తున్న తైక్వాండో రాష్ట్ర ఉపాధ్యక్షుడుప్రభాకర్‌గౌడ్

వనపర్తి టౌన్, మార్చి 3: జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో ఆదివారం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు బెల్టు పరీక్షలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి తైక్వాండో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ హాజరై విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో తైక్వాండో జిల్లా అధ్యక్షుడు జి.స్వామి, కార్యదర్శి వెంకటేశ్, జిల్లా సభ్యులు యుగంధర్, రవికుమార్, మహేశ్, శివ కృష్ణ, మధుకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

7నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ పోటీలు

వనపర్తి టౌన్, మార్చి 3: జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీక్లబ్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు నర్సిరెడ్డి, శంకరమ్మ స్మారక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి పురుషుల షటిల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివా రం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీ డాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 96663499 00, 7095851811, 9966447236 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

పదోపటాలంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం


ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్న కమాండెంట్‌సా ంబయ్య, తిరుమల మహేశ్

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 3: ఎర్రవల్లి మండలంలోని పదోపటాలంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద కమాండెంట్ సాంబయ్య, తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ మాజీ సభ్యుడు తిరుమలమహేశ్ ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం కమాండెంట్ సాంబయ్య పదోపటాలం సిబ్బందితో కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న, ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు సాంబశివరావు, నాగభూషణం, రషీద్, ఆర్ఐలు, పటాలం అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మురుగునీటిలోనే పోలియో చుక్కలు

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 3: పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా ఎర్రవల్లి మండలం నిత్యం రద్దీగా ఉండే చౌరస్తాలో ఏటా పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేసి టెంటు వేసేవారు. ఈసారీకాస్త భిన్నంగా ఎర్రవల్లి బస్టాండు షెడ్డులో మురుగునీటి పక్కనే పోలీయో కేంద్రం కొనసాగింది. పోలియో చుక్కలు వేయడానికి వచ్చిన వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, చుక్కల మందు వేయించుకోవడానికి వచ్చిన చిన్నారులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈఘటనపై ఇటిక్యాల పీహెచ్‌సీ డాక్టర్ శ్రవంతిని వివరణ కోరగా.. మాకు ఫండ్ రాలేదు.. అందుకే ఎర్రవల్లి చౌరస్తాలో టెంటు వేయలేదని తెలిపారు. అవసరమైతే మీరు టెంట్ వేయండి, తర్వాత మీకు డబ్బులు చెల్లిస్తామని నిర్లక్ష్యంగా సమాధానం చెపారు. గ్రామస్తులు చేసేదేమి లేక చిన్నపిల్లలతో ఇబ్బందులు పడుతూ పోలియో చుక్కలు వేయించుకొని వెళ్లారు. ఎర్రవల్లి మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్‌లో 97, చౌరస్తాలో 352 మంది చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు ఏఎన్ఎంలు పరిమళ, సౌభాగ్య తెలిపారు.

ఎర్రవల్లిలో ఇబ్బందులు పడుతున్న ఆరోగ్యసిబ్బంది

బలిగేరలో చుక్కల మందు వేస్తున్న జెడ్పీటీసీ శ్యామల

అయిజ బస్టాండ్‌లో చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ ప్రహ్లాదరెడ్డి

పెబ్బేరు బస్టాండ్‌లో చిన్నారులకుపో లియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది

ముగిసిన రాజావలీ ఉర్సు

అమరచింత, మార్చి 3: మండల కేంద్రంలోని హజరత్ సయ్యద్‌షా రాజావలీ దర్గా ఉర్సు ఆదివారం ముగిసింది. మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దార్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. దివంగత సూపర్ స్టార్ కృష్ణ, మహేశ్‌బాబు ఫ్యాన్స్ అల్‌ఇండియా అధ్యక్షుడు ఖాదర్‌గోరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, దర్గా కమిటీ సభ్యులు రఫీ, ఖాజాఉస్సేన్, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెడ్డి ఆత్మీయ సమ్మేళనం

వనపర్తి టౌన్, మార్చి 3: జిల్లా కేంద్రంలో రెడ్డి సేవా సమితి కల్యాణ మండపంలో ఆదివారం రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు నారాయణరెడ్డి, మేఘారెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో పేద రెడ్డి పిల్లలకు విద్య, వైద్య, ఆర్థికంగా ఆదుకోవాలని తీర్మానం చేశారు. పేదలకు ప్రభుత్వపరంగా సహాయ, సహకారాలు అందించేలా చూడాలని ప్రజాప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఇరుముడి మహోత్సవం

కొత్తకోట, మార్చి 3: మండలంలోని కనిమెట్ట గ్రామంలోని హరిహర క్షేత్రంలో ఆదివారం శివ మాలధారులు భక్తి శ్రద్ధలతో ఇరుముడి మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చన, ప్రత్యేక పూజలు చేసి గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని శ్రీశైలానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, మాజీ వైస్ ఎంపీపీ గుంతమల్లేశ్, నాయకులు కృపాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మన్యంకొండ, శివచారి, బాలన్న, రవి , శివ మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడితోశ్రీశై లానికిబ యలుదే రుతున్నశి వస్వాములు

కుట్టు మిషన్‌ను ప్రారంభిస్తున్న రామకృష్ణారెడ్డి

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

కొత్తకోట, మార్చి 3: మండలంలోని పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో బేతని ఫామిలీ మనిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ సర్పంచు చాపల రామకృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు శిక్షణను సద్వినియోం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సన్న, నాయకులు వెంకట్‌రెడ్డి, బాలరాజు, గోపాల్, వెంకటయ్య, సత్యం, అంజి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

వనపర్తి, మార్చి 3: మహబుబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి వినతులు అందించేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని పేర్కొన్నారు.

మహిళ ఆత్మహత్య: కేసు నమోదు

గోపాల్‌పేట, మార్చి 3 : పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని జయన్నతిరుమలాపురం గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై హరి ప్రసాద్ కథనం మేరకు జయన్నతిరుమలాపురం గ్రామానికి చెందిన దేశ వెంకటయ్య కూతురు పార్వతమ్మ (26) ను 2013లో అడ్డాకుల మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన రామకృష్ణకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఒక కూతురు ఉంది. కొంత కాలానికి భర్త రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పార్వతమ్మ కూతురుతో కలిసి తల్లిగారి ఊరిలో కిరాణం షాప్ పెట్టుకొని జీవనం సాగిస్తుంది. కాగా ఆమె గ్రామానికి చెందిన యువకుడితో చనువుగా ఉండేది. వారం రోజుల కిందట యువకుడికి వేరే అమ్మాయితో పెళ్లి సంబంధం కుదిరింది. దీంతో మనస్థాపానికి గురైన పార్వతమ్మ శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు సేవించి బయటకు రాగ, ఇది గమనించిన చుట్టుపక్కల వారు ఆమె తల్లి దండ్రులకు సమాచారం అందించారు. వెంటనే ఆమెను చికిత్సకోసం వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఆదివారం మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దమందడి, మార్చి 3: మండలంలోని బలిజపల్లి గ్రామానికి చెందిన బొయ్య నారాయణ మృతి చెందగా గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గట్టు నగేశ్, నాయకులు విట్ట శశివర్ధన్‌రెడ్డి, సత్యశీలారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మంగన్న, గట్టు భాస్కర్, కుమ్మరి బాలస్వామి తదితరులు ఉన్నారు.

అంతర్రాష్ట్ర కబడ్డీ విజేత ప్యాపిలి

- విజేతలకు నగదు బహుమతుల అందజేత

అయిజ, మార్చి 3: పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండురోజులుగా నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర ఓపెన్ కబడ్డీ పోటీల్లో కర్నూల్ జిల్లా, ప్యాపిలి జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌ల్లో కర్నూల్‌కు చెందిన స్టేడియం జట్టుతో ప్యాపిలి జట్టు తలపడింది. హోరాహోరీగా జరిగిన పోటీల్లో ప్యాపిలి జట్టు విజేతగా నిలిచి మొదటిస్థానంలో నిలువగా, కర్నూల్ స్టేడియం జట్టు రెండోస్థానంతో సరిపెట్టుకున్నది. మూడో స్థానంలో వడ్డేపల్లి మండలం, తనగల, నాలుగో